నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రుద్రూర్, నవంబర్ 8: రుద్రూర్, రాయకూర్ సబ్‌స్టేషన్ల పరిధిలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెలవారీ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

12 నుంచి మండల స్థాయి క్రీడలు

ధర్పల్లి, నవంబర్ 8: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మండల స్థాయి క్రీడలను ఈనెల 12 నుంచి దుబ్బాక గ్రామంలో నిర్వహించనున్నట్లు పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు దుబ్బాక జడ్పీహెచ్‌ఎస్‌లో మూడు రోజులపాటు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మహేశ్‌కుమార్ గౌడ్‌ను కలిసిన ఆర్ఎంపీ, పీఎంపీలు

ఖలీల్‌వాడి, నవంబర్ 8: ఎమ్మెల్సీ, పీపీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆర్ఎంపీ, పీఎంపీ సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, పూల్గం మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. త్వరలో రాష్ట్ర నాయకులతో చర్చిస్తానని ఆయన వారితో చెప్పారు.

వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి, నవంబర్ 8: గోదావరిలో దూకి ఇద్దరి ఆత్మహత్యకు కారణమైన వడ్డీ వ్యాపారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లిలో ఉన్న నీలం రామచంద్రయ్య భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డీ వ్యాపారుల వేధింపులతో జిల్లాలో పలువురు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమావేశంలో నాయకుడు మురళి పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల టైంటేబుల్ విడుదల

డిచ్‌పల్లి, నవంబర్ 8: టీయూ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు పరీక్షల టైంటేబుల్ విడుదల చేశారు. సీబీసీఎస్ బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ 1, 3, 5వ సెమిస్టర్ రెగ్యులర్, 2, 4, 6వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ (2020 – 2023 బ్యాచ్) విద్యార్థులకు మాత్రమే పరీక్షలు ఈనెల 24 నుంచి ఉంటాయని పరీక్షల నియంత్రణ అధికారిణి అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు.

టీయూ బాలుర వసతిగృహాలను తనిఖీ

డిచ్‌పల్లి, నవంబర్ 8: టీయూలోని పాత, కొత్త బాలుర వసతి గృహాలను చీఫ్ వార్డెన్ డాక్టర్ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డెన్ డాక్టర్ కిరణ్‌రాథోడ్ శుక్రవారం తనిఖీ చేశారు. రెండు హాస్టళ్లలోని విద్యార్థులు, మెస్ కమిటీలతో సమావేశం ఏర్పాటుచేసి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ.. నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.

ఘనంగా కార్తీక దీపాలు

ఆకాశ దీపాన్ని వెలిగిస్తున్న భక్తులు

సుభాష్‌నగర్, నవంబర్ 8: శివకేశవులకు ప్రీతికరమైన కార్తీకమాసం పురస్కరించుకొని శైవ, వైష్ణవ ఆలయాల్లో మహిళలు ఉదయం, సాయంత్రం వేళల్లో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్నారు. నిజామాబాద్‌లోని సుభాష్‌నగర్ రామాలయంలో కార్తీక శుద్ధ సప్తమిని పురస్కరించుకొని ఆకాశ దీపాన్ని వెలిగించారు. నీలకంఠేశ్వరాలయం, శంభులింగేశ్వరాలయం, బ్రహ్మపురి పెద్ద రాంమందిరం, రైల్వేగేట్ గణపతి ఆలయం, కోటగల్లి మార్కండేయ మందిరం, శ్రద్ధానంద్ గంజ్ ఉమామహేశ్వరాలయాలతోపాటు జెండా బాలాజీ మందిరం, గోలీహనుమాన్ ఆలయాల్లో దీపాలు వెలిగించి పండితులకు దీపదానాలు చేశారు.

పశువులకు విధిగా టీకాలు ఇప్పించాలి

రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ స్వామిరెడ్డి

వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ స్వామిరెడ్డి

ధర్పల్లి, నవంబర్ 8: రైతులు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు సంవర్ధకశాఖ రాష్ట్ర పర్యవేక్షక అధికారి డాక్టర్ స్వామిరెడ్డి సూచించారు. ధర్పల్లి మండలంలోని దమ్మన్న పేట్ గ్రామంలో కొనసాగుతున్న టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. గాలికుంటు వ్యాధి నివారణకు తప్పకుండా రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ సంచాలకుడు డాక్టర్ బసరెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి.అభిషేక్, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సినేషన్..

మోపాల్(ఖలీల్‌వాడి), నవంబర్ 8: పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని బోర్గాం(పి) గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు రూరల్ మండల పశు వైద్యాధికారి బాబురావు తెలిపారు. మొత్తం 695 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, పశు వైద్యులు డాక్టర్ శిరీష, వీఎల్వో రమేశ్, వీఏ పోచయ్య, సిబ్బంది గంగారాం తదితరులు పాల్గొన్నారు.

లాడ్జీల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

వినాయక్‌నగర్, నవంబర్ 8: లాడ్జీల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి అన్నారు. ఇన్‌చార్జి సీసీ సింధూశర్మ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందితో పలు లాడ్జీల్లో తనిఖీలు చేపట్టారు. లాడ్జీల్లో బస చేసే వారి వివరాలు రాసే రికార్డులను పరిశీలించారు. సరైన ఆధారాలు లేనివారికి లాడ్జీల్లో గదులను అద్దెకు ఇవ్వొద్దని నిర్వాహకులను ఆదేశించారు. మైనర్లను లాడ్జీల్లోకి అనుమతించ వద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌వో హెచ్చరించారు.

లాడ్జీలో తనిఖీ చేస్తున్న ఎస్‌హెచ్‌వో రఘుపతి

జాతీయస్థాయి హాకీ పోటీలకు తూంపల్లి విద్యార్థి

హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థితో ఉపాధ్యాయులు

సిరికొండ, నవంబర్ 8: మండలంలోని తూంపల్లి పాఠశాల విద్యార్థి ఎస్.అర్బాస్ జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ నాగేశ్ శుక్రవారం తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 5,6,7వ తేదీల్లో నిర్వహించిన అండర్–17 రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారని అన్నారు. హర్యానాలో ఈనెల మూడో వారంలో జాతీయ స్థాయి హాకీ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థిని ఎంఈవో రాములు, ఉపాధ్యాయులు అభినందించారు.

డైమండ్ జూబ్లీ వేడుకలకు సత్యశోధక్ విద్యార్థులు

సిరికొండ, నవంబర్ 8: స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ డైమండ్ జూబ్లీ వేడుకలకు సత్యశోధక్ పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య తెలిపారు. హైదరాబాద్‌లోని స్కౌట్స్ అండ్ సైన్స్ ప్రధాన కార్యాలయంలో శనివారం నుంచి సోమవారం వరకు నిర్వహించనున్న వేడుకల్లో వారు పాల్గొంటారని పేర్కొన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి సాల్మన్, గైడ్ కెప్టెన్ వనిత ఆధ్వర్యంలో విద్యార్థులు భౌతిక ప్రదర్శన, కలర్ పార్టీ, క్యాంప్ క్రాఫ్ట్, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించింది.

ట్రస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఖలీల్‌వాడి, నవంబర్ 8: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి హాజరై మాట్లాడారు. పాఠశాల యాజమాన్యానికి ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కారంలో ముందుంటానని తెలిపారు. అనంతరం గౌరవ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోడాలి కిశోర్, ప్రధాన కార్యదర్శి చామకూర శ్రీనివాస్ రెడ్డి , చీఫ్ అడ్వయిజర్ దిగంబర్, కోశాధికారి సత్యనారాయణ రెడ్డి, కన్వీనర్ రాజు గుజరాతి, ఉపాధ్యక్షులు శ్రీశైలం, రమేశ్, ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు టి.ప్రవీణ్, సురేశ్‌గౌడ్, అర్గనైజింగ్ సెక్రటరీ కార్తీక్, రాజేశ్వర్ గౌడ్, సభ్యులు ప్రసన్న కుమారి, కృష్ణవేణి, హనుమంతరావు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

నాణ్యమైన సేవలను అందిస్తాం

కంఠేశ్వర్, నవంబర్ 8: రైతులకు సులభంగా అర్థమయ్యేందుకు ఇకపై వివరాలన్నీ తెలుగులో అందిస్తామని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ ఆర్.రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు నాణ్యమైన సేవలను అందిస్తామని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మోటర్లకు కెపాసిటర్లు బిగించుకుంటే అవి మరింత మన్నికగా ఉంటాయని పేర్కొన్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతులకు ఉత్తమ సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

'సీఎం హైదరాబాద్ నుంచి పాదయాత్ర చేయాలి'

వినాయక్‌నగర్, నవంబర్ 8: హైదరాబాద్‌లో ఇండ్లు కూల్చిన సీఎం రేవంత్‌రెడ్డి నల్గొండ నుంచి పాదయాత్ర చేయడం సరికాదని, దమ్ముంటే హైదరాబాద్ నుంచే పాదయాత్ర చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో సవాల్ విసిరారు. పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేసే అబద్ధపు ప్రచారానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మూసి ప్రజలు చెప్పులు, చీపుర్లతో ఎలా స్వాగతం పలుకుతారో ప్రభుత్వానికి తెలిసి వస్తుందని తెలిపారు. ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి.. ఇప్పుడు కూల్చడం దుర్మార్గమని పేర్కొన్నారు.

రేపు మహా పద సంచలన్

సుభాష్‌నగర్, నవంబర్ 8: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభమై వందేండ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం మహా పద సంచలన్ నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ నగర ప్రతినిధి అర్గుల సత్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంచలన్ అనంతరం ఐటీఐ కాలేజీ మైదానంలో సార్వజనికోత్సవాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ

రుద్రూర్, నవంబర్ 8: మండలంలోని అంబం(ఆర్) గ్రామ పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో శుక్రవారం టీ షర్టులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, హెల్పింగ్ హ్యాండ్స్ మిత్ర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను విశ్వసించరాదు

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

రుద్రూర్, నవంబర్ 8: మూఢ నమ్మకాలను విశ్వసించ వద్దని పోలీసు కళాజాత బృందం సభ్యులు ప్రజలకు సూచించారు. మండలంలోని బొప్పాపూర్ రోడ్‌లోని బోయిగల్లి ప్రజలకు జిల్లా ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై సాయన్న, పోలీసు కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

వినాయక్‌నగర్, నవంబర్ 8: నిజామాబాద్‌లోని కాలూర్ చౌరస్తాలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలూర్ రోడ్డులో వైన్స్ వద్ద ఓ యువకుడు తీవ్ర గాయాలతో ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. నగర సీఐ, మూడో టౌన్ ఎస్సైలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అతడు అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. తల, ఒంటిపై గాయాలు ఉండడంతో గురువారం రాత్రి ఏదైనా ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తుండగా.. ఎవరైనా దాడి చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కామారెడ్డి జిల్లా మద్దూర్‌కు చెందిన లక్ష్మణ్(28)గా గుర్తించారు. వైన్స్, పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మృత దేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

డిచ్‌పల్లి, నవంబర్ 8: డిచ్‌పల్లి ఆదర్శ కళాశాల విద్యార్థులకు మిట్టాపల్లి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'దేశ సమగ్రత – శ్రేయస్సు'పై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పి.దశరథ్ తెలిపారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ డీజీఎం ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ వంశీక్రిష్ణ, ఉపాధ్యాయుడు గంగాప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

మాక్లూర్, నవంబర్ 8: అమ్రాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మేఘన డెంటల్ కళాశాల నిజామాబాద్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ వెంగల్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేశ్, జూనియర్ వైద్యులు వైభవి, ధనుంజయ్, స్నేహ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Notice is hereby given to concerned public and that my client O.M. Sainath R/o.Purna Dist. Parbhani Maharashtra The subject property is ancestral property. Description of property is as follows:

1. M.T. Roofed house within open place bearing parts of house No. 1.52 and assessment No. 1540 admeasuring about 485.95 Sq.yard or 406.30 Sq.Mtrs and M.T. Road plich area 9000 sq.ft. within the Jurisdiction of Ghanpur village Dichpally Mandal Nizamabad District. This property are recorded in the name of my client old mother by name Oothnur Bhoodevi alias Oathnur Moghllaiah Bhoodevi W/o. Late O.Mogahllaih

2. Other Property No.310-0-27, 311-0-28, 443-0-16, 238-0-14, 149-4-10, 359-0-30, 441-0-8 situated at Ghanpur Village Dichpally Mandal Nizamabad District. The above lands belongs to my client Grand Mother by name late Oothnoor Narsamma W/o. Late Sayanna alias Purna Sayanna.

It is informed to concerned local public that not to purchase above said properties from O.M.Mohan, O.M. Jagdish, O.M Vijay, O.M.Mogallaih, all are residence of Dichpally village Nizamabad District and others. If so the purchasers are responsible to theirself only, Hence this public notice.

Sd/- M.C. BHALERAO,
Advocate, Purna, Dist.Parbhani,
Cell:8605083203

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED HELPERS

★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.

No Consultency, Direct Job. Contact: 9885283513.

NT-335863

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

భీమ్‌గల్/ఆర్మూర్‌టౌన్/ఏర్గట్ల, నవంబర్ 8: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం భీమ్‌గల్ మండలంలోని చెంగల్, భీమ్‌గల్‌లో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ఆయన వెంట తహసీల్దార్ షబ్బీర్, ఎంపీడీవో సంతోష్, ఏపీవో నర్సయ్య తదితరులు ఉన్నారు. ఆర్మూర్ మండలంలోని అంకాపూర్‌లో సర్వేతీరును అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఏర్గట్లలో ఇంటింటి సర్వేను మండల ప్రత్యేకధికారి డీఎల్‌పీవో శివకృష్ణ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శివచరణ్, పంచాయతీ కార్యదర్శి జాకీర్, ఎన్యుమరేటర్ గంగాధర్ ఉన్నారు.

కుటుంబ సర్వేకు ఏర్పాట్లు పూర్తి

భీమ్‌గల్, నవంబర్8: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ షబ్బీర్, ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మండలంలో 27 గ్రామాలకు గాను 125 మంది ఎన్యుమరేటర్స్, 16 మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. సిబ్బంది సర్వేకు వచ్చినప్పుడు ఆధార్ కార్డు, ధరణి పాస్‌బుక్, ఆరోగ్య భద్రత కార్డును ప్రజలు చూపించాలన్నారు. ప్రజలకు సందేహాలుంటే తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

జగద్గురు బ్రహ్మర్షి పితమహా జన్మదిన వేడుకలు

మాక్లూర్, నవంబర్8: మదన్‌పల్లి గ్రామంలో శుక్రవారం జగద్గురు బ్రహ్మర్షి పితమహా సుభాష్ పత్రీజీ జన్మదిన వేడకలను నిర్వహించారు. పీఎస్ఎస్ఎం (పిరమిడ్ స్పిరిచువల్ సోసైటీస్ మూమెంట్) నిజామాబాద్ ఆధ్వర్యంలో 11 రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎనిమిదో రోజు మాక్లూర్ మండలం మదన్‌పల్లిలో నిర్వహించిట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు సాయికృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఒడ్డెన్న, మాజీ డీపీవో దయానంద్, మామిడి లక్ష్మారెడ్డి, గంగాధర్, భక్తులు పాల్గొన్నారు.

'ఇండ్ల పట్టాలు ఇప్పించండి'

ఆర్మూర్‌టౌన్, నవంబర్8: పట్టణంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి శుక్రవారం సీపీఐఎంఎల్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆపార్టీ నాయకుడు దాసు మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలిప్పించాలని, ఇందిరమ్మ పథకంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయించాలని కోరారు. గతంలో ఇండ్లు నిర్మించుకున్న కొందరు పేదలకు పట్టాలు అందలేదన్నారు.

ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి అండర్-14 వాలీబాల్ క్రీడలు

కంఠేశ్వర్, నవంబర్ 8: ఎస్‌జీఎఫ్ అండర్–14 బాలబాలికల జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడలను శుక్రవారం డీఎస్ఏ ప్రాంగణంలో నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగమణి పోటీలను ప్రారంభించారు. బాలుర విభాగంలో ఆర్మూర్ రూరల్ జోన్ మొదటి స్థానాన్ని, కమ్మర్‌పల్లి జోన్ రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నది. బాలికల విభాగంలో ఆర్మూర్ రూరల్ జోన్ మొదటి స్థానాన్ని, ధర్పల్లి జోన్ రెండో నిలిచింది. పోటీలకు డీఈవో అశోక్ హాజరై క్రీడాకారుల ఆట తీరును పరిశీలించారు. అంతర్ జిల్లాల క్రీడలకు బయల్దేరిన క్రీడాకారులకు దుస్తులను డీఈవో పంపిణీ చేశారు.

విద్యార్థులకు మండల స్థాయి పోటీలు

రెంజల్, నవంబర్ 8: రెంజల్, వీరన్నగుట్ట, ఎడపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం సీవీ రామన్ జయంతి సందర్భంగా మండల స్థాయి పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో కట్ట ఆంజనేయులు తెలిపారు. పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి మండల స్థాయిలో క్విజ్, రంగోళీ, లలిత సంగీతవ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రిటైర్డ్ హెచ్ఎంలు దాసరి విజయ్ ఆనంద్‌రావు బహుమతులు వితరణ చేసినట్లు ఎంఈవో తెలిపారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల సొమలింగంగౌడ్, కిశోర్ పాల్గొన్నారు.

బోధన్ చారిత్రక శివాలయం ప్రశస్తిని నిలబెట్టాలి

మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్, నవంబర్ 8: పట్టణంలో శ్రీ చక్రేశ్వర శివ మందిరంగా, చక్రేశ్వరాలయంగా ప్రసిద్ధిచెందిన శివాలయం చారిత్రకంగా ఎంతో గొప్పదని, ఈ ప్రశస్తిని శివాలయం ధర్మకర్తలు, భక్తులు నిలబెట్టాలని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిర పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మొదట శివాలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అనంతరం పాలకవర్గం చైర్మన్‌గా నియమితులైన సుంకోజు హరికాంత్‌చారి, ధర్మకర్తలను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దేవాలయాలను అందరూ కలిసి అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో చక్రేశ్వర శివ మందిరం చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన సుంకోజు హరికాంత్‌చారి, ధర్మకర్తలుగా ప్రమాణస్వీకారం చేసిన సింగం లక్ష్మణ్, తాడు మహేశ్, నగేశ్, మదరోళ్ల కవిత, సింగం లక్ష్మణ్, కమల భూమేశ్‌తోపాటు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి, బోధన్ ఏఎంసీ చైర్మన్ అంకు సంధ్యా దామోదర్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాషా మొయినుద్దీన్, నాయకులు బి.గంగాశంకర్, డి.నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో చేప పిల్లల విడుదల

ఆర్మూర్ గుండ్ల చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్/వేల్పూర్, నవంబర్8: పట్టణంలోని గుండ్ల చెరువులో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి 55వేలకు పైగా చేప పిల్లలను శుక్రవారం అధికారులతో కలిసి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నారు. వేల్పూర్ మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువుల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి చేప పిల్లలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 40 చెరువుల్లో 6,39,613 చేప పిల్లలను విడుదల చేశామన్నారు.

స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

తాళ్లరాంపూర్‌లో బక్కూరి శైలజకు బాండ్ పేపర్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఏర్గట్ల, నవంబర్ 8: తమ స్నేహితురాలి పిల్లల పేరున రూ.50వేలు పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి తాళ్లరాంపూర్ ఉన్నత పాఠశాల 2001–02 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. బక్కూరి శైలజ భర్త కొన్నేండ్ల క్రితం మృతి చెందాడు. ఆమెకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. పూర్వ విద్యార్థులు రూ.50వేలు పోగుచేసి శైలజ పిల్లల పేరున పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. బాండ్ పేపర్లను శైలజకు అందజేశారు. పూర్వ విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.

మత్తు పదార్థాలకు దూర